2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యం ఎంత?

జనవరి 5 తరువాయి...

56. భారతదేశంలో ఇథనాల్ బ్లెండింగ్‌కు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.
1. ఇథనాల్ బ్లెండింగ్ అనేది అంతర్గత దహన యంత్రాల్లో ఉపయోగించగల ఇంధన మిశ్రమాన్ని రూపొందించడానికి గ్యాసోలిన్‌తో ఇథనాల్‌ను మిళితం చేసే పద్ధతిని సూచిస్తుంది
2. జీవ ఇంధనాలపై జాతీయ విధానం 2030 నాటికి 20% ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపాలని లక్ష్యంగా పెట్టుకుంది

పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
(ఎ) 1 (బి) 2
(సి) 1, 2 (డి) 1, 2 కాదు
సమాధానం : (ఎ)

వివరణ:
స్టేట్‌మెంట్-1 సరైనది: ఇథనాల్ బ్లెండింగ్ అనేది ఇథనాల్‌ని గ్యాసోలిన్‌తో కలిపి అంతర్గత దహన యంత్రాల్లో ఉపయోగించగల ఇంధన మిశ్రమాన్ని సృష్టించే విధానాన్ని సూచిస్తుంది.
- ఇథనాల్ అణువు ఆక్సిజన్‌ను కలిగి ఉన్నందున ఇంజిన్ పూర్తిగా ఇంధనాన్ని మండించడానికి అనుమతిస్తుంది. దీని ఫలితంగా తక్కువ ఉద్గారాలు ఉంటాయి. తద్వారా పర్యావరణ కాలుష్యం సంభవించడాన్ని తగ్గిస్తుంది.

స్టేట్‌మెంట్-2 సరైనది కాదు: ఇథనాల్ బ్లెండింగ్ కోసం భారత్ నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించింది. ఉదాహరణకు జీవ ఇంధనాలపై జాతీయ విధానం (2018) 2025 నాటికి పెట్రోల్‌లో 20% ఇథనాల్‌ను కలపాలని లక్ష్యంగా నిర్దేశించింది.

57. మీథేన్‌కు సంబంధించి కింది వాటిలో సరికానిది?
(ఎ) ఇది కనిపించదు, కానీ బలమైన గ్రీన్‌హౌస్ వాయువు
(బి) కార్బన్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ తర్వాత ఇది గ్లోబల్ వార్మింగ్‌కు మూడో అతిపెద్ద సహకారి
(సి) ఇది 20 సంవత్సరాల కాలంలో వాతావరణాన్ని వేడెక్కించడంలో కార్బన్ డయాక్సైడ్ కంటే 80 రెట్లు ఎక్కువ శక్తిమంతమైనది
(డి) ఇది భూ-స్థాయి ఓజోన్ ఏర్పడటానికి దోహదం చేస్తుంది. **సమాధానం: (బి)**

వివరణ:
- మీథేన్ ఉద్గారాలను గుర్తించేందుకు నాసా ఇటీవల టానేజర్-1 ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

మీథేన్ గురించి..
- మీథేన్ కనిపించదు. కానీ బలమైన గ్రీన్‌హౌస్ వాయువు, కార్బన్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ తర్వాత ఇది గ్లోబల్ వార్మింగ్‌కు రెండో అతిపెద్ద సహకారి. పారిశ్రామిక విప్లవం నుంచి 30 శాతం భూతాపానికి కారణమైంది.
- ఇది 20 సంవత్సరాల కాలంలో వాతావరణాన్ని వేడెక్కించడంలో కార్బన్ డై ఆక్సైడ్ కంటే దాదాపు 80 రెట్లు ఎక్కువ శక్తిమంతమైనది.
- ఇది భూమి-స్థాయి ఓజోన్ ఏర్పడటానికి దోహదం చేస్తుంది. సంవత్సరానికి సుమారు ఒక మిలియన్ అకాల మరణాలకు కారణమవుతుంది.

58. ఇటీవల శాస్త్రవేత్తలు 4,200 కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేసి, మొత్తం అట్లాంటిక్ మహాసముద్రం దాటిన ఒక కీటకానికి సంబంధించిన మొదటి రుజువును కనుగొన్నారు. ఇది?
(ఎ) తూనీగ (బి) మిడత
(సి) బీటిల్ (డి) సీతాకోకచిలుక
సమాధానం: (డి)

వివరణ:
- శాస్త్రవేత్తలు అట్లాంటిక్ మీదుగా 4,200 కిలోమీటర్ల ప్రయాణం తర్వాత పశ్చిమ ఆఫ్రికా నుంచి దక్షిణ అమెరికాకు చేరుకున్న లేడీ సీతాకోకచిలుకలు మొత్తం సముద్రాన్ని దాటిన కీటకాలుగా మొదటి రుజువును కనుగొన్నారు.
- కుటుంబం: నింఫాలిడ్స్
- వింగ్ స్పాన్ పరిధి (మగ నుంచి ఆడ): 50-56 మి.మీ
- పంపిణీ: అంటార్కిటికా, దక్షిణ అమెరికా మినహా ప్రతి ఖండంలో కనిపించే అన్ని సీతాకోకచిలుకల్లో ఇది అత్యంత విస్తృతమైనది.

59. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (SDGలు)కు సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.
1. ఇది 2015లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 70వ సెషన్‌లో ఆమోదం పొందింది
2. SDGలు సార్వత్రికమైనవి. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు వర్తిస్తాయి.
3. SDGలు చట్టబద్ధంగా కట్టుబడి ఉంటాయి. కానీ అవి ప్రభావవంతంగా అంతర్జాతీయ బాధ్యతలుగా మారాయి.

పై స్టేట్‌మెంట్లలో ఎన్ని సరైనవి?
(ఎ) ఒకటి (బి) రెండు
(సి) మూడూ (డి) ఏదీ కాదు
సమాధానం: (బి)

వివరణ:
స్టేట్‌మెంట్-1, 2 సరైనవి: ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2015లో దాని 70వ సెషన్‌లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవర్ వరల్డ్ ది 2030 ఎజెండా ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ అనే పత్రాన్ని ఆమోదించింది.
- ఈ పత్రం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGలు), 169 అనుబంధ లక్ష్యాలను వివరిస్తుంది.
- గ్లోబల్ గోల్స్ అని కూడా పిలువబడే SDGలు 1 జనవరి 2016 నుంచి అమల్లోకి వచ్చాయి.
- లక్ష్యం: అందరికీ మెరుగైన, మరింత స్థిరమైన భవిష్యత్తును సాధించే లక్ష్యంతో SDGలు సమగ్రమైన బ్లూప్రింట్‌గా ఉపయోగపడతాయి.
- వర్తింపు: SDGలు సార్వత్రికమైనవి. అన్ని దేశాలకు-అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు వర్తిస్తాయి.
- 2030 వరకు జాతీయ స్థాయిలో లక్ష్యాలు, వాటిని అమలు చేయడంలో సాధించిన పురోగతిని అనుసరించడం, సమీక్షించడం కోసం దేశాలు ప్రాథమికంగా బాధ్యత వహిస్తాయి.

స్టేట్‌మెంట్-3 సరైనది కాదు: చట్టబద్ధత: SDGలు చట్టబద్ధంగా కట్టుబడి ఉండవు. కానీ అవి ప్రభావవంతంగా అంతర్జాతీయ బాధ్యతలుగా మారాయి. దేశాల్లో దేశీయ వ్యయ ప్రాధాన్యతలను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

60. పామ్ చెట్లకు సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.
1. పామ్ చెట్లు ప్రత్యేకంగా ఉష్ణమండల వర్షారణ్యాల్లో కనిపిస్తాయి
2. పామాయిల్, విస్తృతంగా ఉపయోగించే కూరగాయల నూనె, దాని వాణిజ్య విలువ కోసం ఉష్ణమండల ప్రాంతాల్లో సాగు చేసే కొబ్బరి పామ్ పండు నుంచి తీసుకొన్నారు

పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
(ఎ) 1 (బి) 2 (సి) 1, 2 (డి) 1, 2 కాదు
సమాధానం: (డి)

వివరణ:
స్టేట్‌మెంట్-1 సరైనది కాదు: ఉష్ణమండల వర్షారణ్యాల్లో పామ్ చెట్లు ప్రత్యేకంగా కనిపించవు. ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాల్లో ఇవి సర్వసాధారణం. ఎడారులు, తీర ప్రాంతాలతో సహా ఇతర రకాల వాతావరణాల్లో వీటిని చూడవచ్చు.

స్టేట్‌మెంట్-2 సరైనది కాదు: పామాయిల్ కొబ్బరి పామ్ (కోకోస్ న్యూసిఫెరా) నుంచి కాకుండా ఆయిల్ పామ్ (ఎలైస్ గినిన్సిస్) పండు నుంచి తీసుకొన్నారు. ఆయిల్ పామ్ ప్రత్యేకంగా దాని నూనె-సమృద్ధి పండు కోసం సాగవుతుంది. ఇది కొబ్బరిని ఉత్పత్తి చేసే కొబ్బరి పామ్ నుంచి భిన్నంగా ఉంటుంది.

61. కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.
1. భారతదేశం 2030 నాటికి తన శక్తి అవసరాల్లో 30% పునరుత్పాదక వనరుల నుంచి తీర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది
2. 2070 నాటికి నికర సున్నా కార్బన్ దేశంగా మారాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది

పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
(ఎ) 1 (బి) 2
(సి) 1, 2 (డి) 1, 2 కాదు
సమాధానం: (బి)

వివరణ:
- పునరుత్పాదక విప్లవానికి నాంది పలికేందుకు భారతదేశం కింది దృఢమైన లక్ష్యాలను నిర్దేశించింది.
- 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యం 500 GW.
- 2030 నాటికి దాని శక్తి అవసరాల్లో 50% పునరుత్పాదక వనరుల నుంచి తీర్చడం. అందువల్ల స్టేట్‌మెంట్-1 సరైనది కాదు.
- 2030 నాటికి మొత్తం అంచనా వేసిన కార్బన్ ఉద్గారాలను 1 బిలియన్ టన్నుల మేరకు తగ్గించడం.
- 2070 నాటికి నికర సున్నా కార్బన్ దేశంగా మారడం. అందువల్ల స్టేట్‌మెంట్-2 సరైనది.

62. 'మియావాకీ టెక్నిక్'కి సంబంధించి కింది స్టేట్‌మెంట్లలో సరైనది?
(ఎ) ఈ పద్ధతిలో ప్రతి చదరపు మీటరులో రెండు నుంచి నాలుగు రకాల దేశీయ చెట్లను నాటుతారు
(బి) ఇది సహజ అటవీ సూత్రాలను అనుసరిస్తుంది
(సి) క్షీణించిన భూమిలో త్వరగా అటవీ ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమమైన పద్ధతుల్లో ఒకటి
(డి) పైవన్నీ **సమాధానం: (డి)**

వివరణ:
- ఇటీవల ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, లేయర్డ్ ప్లాంటేషన్‌లు, మియావాకీ అడవులు, జల వనరులు ఢిల్లీలో భూమి వినియోగాన్ని పెంచడానికి పొందుపరిచే సాంకేతికతల్లో ఒకటిగా ఉన్నాయని ప్రకటించారు.

మియావాకీ అడవులు అంటే..?
- జపనీస్ వృక్ష శాస్త్రజ్ఞుడు 'అకిరా మియావాకీ' పేరు పెట్టిన ఈ పద్ధతిలో ప్రతి చదరపు మీటరులో రెండు నుంచి నాలుగు విభిన్న రకాల దేశీయ చెట్లను నాటుతారు.
- ఇది మునుపు నిర్మాణం లేదా వ్యవసాయం కోసం ఉపయోగించిన క్షీణించిన భూమిపై త్వరగా (3-4 సంవత్సరాల్లోపు) అటవీ విస్తీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి ఉత్తమమైన పద్ధతుల్లో ఒకటి.
- ఇది సహజ అటవీ సూత్రాలను అనుసరిస్తుంది. కాబట్టి ఇది బాగా పని చేస్తుంది. ఇందులో స్థానిక మొక్కలను ఉపయోగించడం, అడవులు సహజంగా ఎలా పునరుత్పత్తి చెందుతాయనే ప్రక్రియలను అనుకరించడం వంటివి ఉన్నాయి.

63. వెదురుకు సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.

వివరణాత్మక సమాధానాలతో
(అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)

1. వెదురు అనేది ఉష్ణమండల ప్రాంతాల్లో కనిపించే వార్షిక గడ్డి
2. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్‌లో వెదురు అత్యధిక సాంద్రత కలిగి ఉంది
3. వెదురు అనేది పరిమిత పర్యావరణ ప్రయోజనాలతో స్లో కార్బన్ సీక్వెస్టరింగ్ ప్లాంట్
4. వెదురును నిర్మాణ రంగం, వస్త్రాలు, సంగీత వాయిద్యాలకు ఉపయోగిస్తారు

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
(ఎ) 1, 3 (బి) 2, 4
(సి) 1, 2, 4 (డి) 2, 3, 4
సమాధానం: (బి)

వివరణ:
స్టేట్‌మెంట్-1 సరైనది కాదు: వెదురు శాశ్వత వృక్షం. వార్షిక గడ్డి కాదు.
స్టేట్‌మెంట్-2 సరైనది: ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్‌లో దేశంలోని వెదురు వనరుల్లో 50% పైగా ఉన్నాయి.
స్టేట్‌మెంట్-3 సరైనది కాదు: వెదురు వేగవంతమైన కార్బన్ సీక్వెస్ట్రేషన్‌కు ప్రసిద్ధి చెందింది. ఇది పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉంటుంది.
స్టేట్‌మెంట్-4 సరైనది: వెదురును నిర్మాణ రంగం, వస్త్రాలు, సంగీత వాయిద్యాలకు ఉపయోగిస్తారు.

64. జన్యుపరంగా మార్పు చెందిన (GM) పంటలకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.
1. జన్యు ఇంజినీరింగ్ మదింపు కమిటీ (GEAC) GM పంటల వాణిజ్య విడుదలకు సంబంధించిన ప్రతిపాదనల అంచనాకు బాధ్యత వహిస్తుంది
2. Bt పత్తి, GM ఆవాలు దేశంలో పండించడానికి అనుమతించిన జన్యుమార్పిడి పంటలు

పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
(ఎ) 1 (బి) 2
(సి) 1, 2 (డి) 1, 2 కాదు
సమాధానం: (ఎ)

వివరణ:
స్టేట్‌మెంట్-1 సరైనది: జెనెటిక్ ఇంజినీరింగ్ మదింపు కమిటీ (GEAC): పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC) కింద GM పంటల వాణిజ్య పరమైన విడుదలకు సంబంధించిన ప్రతిపాదనల మదింపు బాధ్యతను కలిగి ఉంటుంది.
స్టేట్‌మెంట్-2 సరైనది కాదు: Bt పత్తి: 2002లో Bt పత్తిని వాణిజ్యపరంగా విడుదల చేయడానికి GEAC అనుమతించింది.
- భారతదేశంలో అనుమతించిన ఏకైక GM పంట ఇది.
- Bt వంకాయ DMH-11 ఆవాలు వంటి అనేక రకాల GM పంటలు వివిధ దశల్లో అభివృద్ధి చెందుతున్నాయి.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

యూకో బ్యాంక్‌లో...

యూకో బ్యాంక్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 250
- **పోస్టులు:** లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (ఎల్‌బీవో)
- వీటిలో తెలంగాణ, ఏపీలో 10 ఖాళీలు ఉన్నాయి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 5
- **వెబ్‌సైట్:** https://ucobank.com

బెల్‌లో...

చెన్నైలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 48
- **పోస్టులు:** ట్రెయినీ ఇంజినీర్, ట్రెయినీ ఆఫీసర్, ప్రాజెక్ట్ ఇంజినీర్, డిప్యూటీ ఇంజినీర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** www.bel-india.in

క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో...

కోల్‌కతాలోని చిత్తరంజన్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 33
- **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్, జూనియర్ రెసిడెంట్
- **విభాగాలు:** సర్జికల్ ఆంకాలజీ, హెమటాలజీ, రేడియేషన్ ఆంకాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 7
- **వెబ్‌సైట్:** https://www.cnci.ac.in

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, తెలుగు కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టమ్ ఏ రకమైన క్షిపణి?

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **హెచ్‌ఏఎల్, రక్షణ మంత్రిత్వ శాఖ మధ్య 12 ఎస్‌యూ-30 యుద్ధ విమానాల కోసం ఎన్ని కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది?**
1) రూ. 13,500 కోట్లు
2) రూ. 14,200 కోట్లు
3) రూ. 15,000 కోట్లు
4) రూ. 14,700 కోట్లు

2. **జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 13 2) డిసెంబర్ 12
3) డిసెంబర్ 14 4) డిసెంబర్ 15

3. **మహాకుంభ మేళ సమయంలో సందర్శకులకు సాయం చేయడానికి సహాయక్ చాట్ బాట్‌ను ఎవరు ప్రారంభించారు?**
1) అమిత్ షా 2) మోదీ
3) ధర్మేంద్ర ప్రధాన్
4) రామ్మోహన్ నాయుడు

4. **మహిళల విభాగంలో నవంబర్ 2024 కోసం ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఎవరు గెలుచుకున్నారు?**
1) మీదర్ నైట్ 2) స్మృతి మంధన
3) ఎలిసీ పెర్రీ
4) డన్నె యాట్ హోడ్జ్

5. **2024, డిసెంబర్‌లో సముద్రపు పాచి బయోమాస్‌ను వెలరైజ్ చేయడానికి సాంకేతికతలను ఉమ్మడిగా అభివృద్ధి చేయడం, వాణిజ్యీకరించడం కోసం ఆర్ అండ్ డీ సహకారం కోసం హెచ్‌పీసీఎల్, సీ-6 ఎనర్జీ మధ్య ఏ రకమైన ఒప్పందంపై సంతకం చేయబడింది?**
1) జాయింట్ వెంచర్ అగ్రిమెంట్
2) స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్
3) మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్
4) లైసెన్సింగ్ అగ్రిమెంట్

6. **దేశీయంగా రూపొందించిన హై మొబిలిటీ వెహికల్స్ సరఫరా చేయడానికి రూ. 136 కోట్ల కాంట్రాక్టును ఏ కంపెనీ దక్కించుకుంది?**
1) హెచ్‌ఏఎల్ 2) బీహెచ్‌ఈఎల్
3) బీఈఎంఎల్ 4) టీఏఎస్

7. **ఫ్రాన్స్ నూతన ప్రధానమంత్రిగా ఫ్రాంకోయిస్ బేరోను నియమించిన ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎవరు?**
1) ఇమాన్యుయెల్ మాక్రాన్
2) మైకేల్ బార్నీ
3) జీన్ లుక్
4) నికోలస్ సర్కోజీ

8. **22వ దివ్యకళామేళా ఏ నగరంలో నిర్వహించారు?**
1) జైపూర్ 2) న్యూఢిల్లీ
3) ఇండోర్ 4) కోల్‌కతా

9. **బెంగళూరులో ఉబర్ ప్రారంభించిన ఏ వినూత్న సేవ మహిళల మొబిలిటీ, భద్రతా అవసరాలను పరిష్కరించడానికి ఆన్ డిమాండ్ బైక్ ట్యాక్సీ రైడ్స్‌తో కలుపుతుంది?**
1) ఉబర్ షీ కమ్యూట్
2) మోటో ఉమెన్
3) ఉమెన్స్ రైడ్ అలయెన్స్
4) ఉబర్ సేఫ్ బైక్

10. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిన తర్వాత యస్ బ్యాంక్ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) రాజీవ్ అహుజ
2) ప్రశాంత్ కుమార్
3) మనీష్ జైన్ 4) శిఖా శర్మ

11. **2024-25 హాకీ ఇండియా లీగ్ ప్రత్యక్ష ప్రసార హక్కులను పొందేందుకు ఏ ప్రఖ్యాత ప్రసార సంస్థ హాకీ ఇండియాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?**
1) ఆల్ ఇండియా రేడియో
2) ఈఎస్‌పీఎన్ ఇండియా
3) ప్రసార భారతి
4) స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్

సమాధానాలు			
1. 1	2. 3	3. 2	4. 4
5. 3	6. 3	7. 1	8. 2
9. 2	10. 3	11. 3	

1. **సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం హిమ్ భోగ్ అట్టా ప్రాజెక్టును ప్రారంభించింది?**
1) ఉత్తరాఖండ్
2) హిమాచల్‌ప్రదేశ్
3) గుజరాత్ 4) ఉత్తరప్రదేశ్

2. **ఐపీఎల్ 2025కి ముందు ముంబై ఇండియన్స్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) జేమ్స్ పమ్మెంట్
2) కార్ల్ హోప్‌కిన్‌సన్
3) రవిశాస్త్రి
4) ట్రేవర్ బేలిస్

3. **2024లో దేశ నాలుగో నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ చీఫ్ సెక్రటరీస్‌కు ఎవరు అధ్యక్షత వహించారు?**
1) డిఫెన్స్ మినిస్టర్ ఆఫ్ ఇండియా
2) హోం మినిస్టర్ ఆఫ్ ఇండియా
3) ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా
4) ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా

4. **ఫ్రాంకోయిస్ బౌరో ఏ దేశానికి నూతన ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1) ఫ్రాన్స్ 2) ఐర్లాండ్
3) సైప్రస్ 4) డెన్మార్క్

5. **తెల్లటి రెక్కల బాతు దేశంలో ఏ ఈశాన్య భాగంలో ప్రధానంగా కనిపిస్తుంది?**
1) మేఘాలయ, మిజోరం
2) నాగాలాండ్, త్రిపుర
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) మణిపూర్, మిజోరం

6. **వార్తల్లో కనిపించిన మెహ్రౌలీ ఆర్కియాలజికల్ పార్క్ ఏ నగరంలో ఉంది?**
1) ఢిల్లీ 2) భోపాల్
3) జైసల్మీర్ 4) హైదరాబాద్

7. **హోమీ భాభా చైర్ పథకాన్ని ఏ సంస్థ నిర్వహిస్తుంది?**
1) డీఆర్‌డీవో
2) డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ
3) మినిస్టర్ ఆఫ్ డిఫెన్స్
4) కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రీసర్చ్

8. **పౌరులకు సాధికారత కల్పించడానికి, మోసపూరిత కమ్యూనికేషన్లను పరిష్కరించడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అభివృద్ధి చేసిన పోర్టల్ పేరు?**
1) సంచార్ సాథి
2) టెలికం గార్డియన్
3) భారత్ కనెక్ట్ 4) ఏదీకాదు

9. **ప్రపంచంలో మొదటి గ్రీన్ స్టీల్ వర్గీకరణను ప్రారంభించిన దేశం?**
1) రష్యా 2) ఇండియా
3) చైనా 4) ఇజ్రాయెల్

10. **లటాకియా పోర్ట్ ఏ దేశంలో ఉంది?**
1) కువైట్ 2) ఇరాన్
3) సిరియా 4) ఇజ్రాయెల్

11. **ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం ఏ రకమైన క్షిపణి?**
1) సర్ఫేస్ టు సర్ఫేస్
2) ఎయిర్ టు సర్ఫేస్
3) ఎయిర్ టు ఎయిర్
4) సర్ఫేస్ టు ఎయిర్

12. **ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్ కోసం సమగ్ర, ప్రగతిశీల ఒప్పందంలో 12వ సభ్య దేశంగా ఏ దేశం చేరింది?**
1) రష్యా 2) బ్రిటన్
3) చైనా 4) ఇజ్రాయెల్

13. **ఎయిమ్స్, విప్రో జీఈ హెల్త్‌కేర్ డెలివరీని అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన ఏఐ హెల్త్ ఇన్నోవేషన్స్ హబ్‌ను రూపొందించడానికి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. విప్రో జీఈ హెల్త్‌కేర్ కార్డియాలజీ, ఆంకాలజీ, న్యూరాలజీలో ఏఐ ఎనేబుల్డ్ సొల్యూషన్‌లను అభివృద్ధి చేయడానికి ఐదు సంవత్సరాల్లో ఎన్ని మిలియన్ రూపాయలు పెట్టనుంది?**
1) 1 2) 2 3) 8 4) 5

14. **ఫుట్‌బాల్ మాజీ క్రీడాకారుడు, పార్లమెంట్ సభ్యుడు మికేల్ కవెలాష్విలి ఏ దేశానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?**
1) జార్జియా 2) రష్యా
3) చైనా 4) ఇజ్రాయెల్

15. **ఆర్బీఐ జనవరి 1 నుంచి తాకట్టు లేని వ్యవసాయ రుణాల పరిమితిని రూ. 1.6 లక్షల నుంచి ఎన్ని లక్షలకు పెంచింది?**
1) రూ.2 లక్షలు 2) రూ.5 లక్షలు
3) రూ.8 లక్షలు 4) రూ.10 లక్షలు

16. **భారతదేశ గ్రీన్ గ్రోత్ కోసం 500 మిలియన్ డాలర్ల రుణాన్ని ఏ సంస్థ ఆమోదించింది?**
1) ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు
2) ఎస్‌బీఐ
3) ప్రపంచ బ్యాంకు 4) ఆర్‌బీఐ

17. **ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారత్ 60 టన్నుల వైద్య పరికరాలు, జనరేటర్లు, యుటిలిటీలను ఏ దేశానికి పంపిణీ చేసింది?**
1) జార్జియా 2) రష్యా
3) చైనా 4) ఇజ్రాయెల్

18. **విజయ్ దివస్ ఏటా ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 15
2) డిసెంబర్ 16
3) డిసెంబర్ 10 4) డిసెంబర 12

19. **ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి డెహ్రాడూన్‌లో ప్రారంభించిన 10వ ప్రపంచ ఆయుర్వేద కాంగ్రెస్, ఆరోగ్య ఎక్స్‌పో 2024 థీమ్ ఏమిటి?**
1) ఆయుర్వేద ఫర్ ఆల్
2) హెర్బల్ మెడిసిన్ ఇన్ ది మోడర్న్ వరల్డ్
3) డిజిటల్ హెల్త్ ఎన్ ఆయుర్వేద పర్‌స్పెక్టివ్
4) ఆయుర్వేద్ అండ్ మెంటల్ హెల్త్

20. **2024, డిసెంబర్ 10న స్వీడిష్ రాజధాని నగరం స్టాక్‌హోమ్, నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన ఒక వేడుకలో నోబెల్ బహుమతులను విజేతలకు ప్రదానం చేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం ఏ కార్యక్రమాన్ని స్మరించుకుంటుంది?**
1) The anniversary of Alfred Noble's death
2) The birth of Alfred Noble
3) The founding of the Nobel foundation
4) The discovery of dynamite

సమాధానాలు			
1. 2	2. 2	3. 3	4. 1
5. 3	6. 1	7. 2	8. 1
9. 2	10. 3	11. 1	12. 2
13. 1	14. 1	15. 1	16. 1
17. 3	18. 2	19. 3	20. 1

1. **భారతీయ తబలా విద్వాంసుడు దివంగత జాకీర్ హుస్సేన్‌ను ఏ సంవత్సరంలో పద్మ భూషణ్ వరించింది?**
1) 2020 2) 2023
3) 2022 4) 2021

2. **ఇటీవల ఏ రాష్ట్రం శాసనసభలో 2025-2030 సంవత్సరానికి నూతన పర్యాటక విధానాన్ని ప్రవేశపెట్టింది?**
1) కేరళ 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మహారాష్ట్ర

3. **బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ 2024 ప్రకారం ఎలాన్ మస్క్ ప్రస్తుత నికర విలువ ఎంత?**
1) 400 బిలియన్ డాలర్లు
2) 447 బిలియన్ డాలర్లు
3) 500 బిలియన్ డాలర్లు
4) 357 బిలియన్ డాలర్లు

4. **మాక్స్ లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేట్, రెగ్యులేటరీ ఆమోదం పొందిన తర్వాత దాని కార్పొరేట్ పేరును యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌గా మార్చినట్లు ప్రకటించింది. కొనుగోలు తర్వాత మ్యాక్స్ లైఫ్‌లో యాక్సిస్ బ్యాంక్‌ను ప్రస్తుత వాటా ఎంత?**
1) 15.99 శాతం
2) 19.99 శాతం
3) 25.45 శాతం
4) 30 శాతం

5. **అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మైల్‌కు ఇటలీ ప్రధాని ఇటలీ పౌరసత్వాన్ని మంజూరు చేశారు. ఇటలీ ప్రధానమంత్రి ఎవరు?**
1) జార్జియా మెలోని
2) జస్టిన్ ట్రూడో
3) జో బైడెన్
4) వ్లాదిమిర్ పుతిన్

6. **2025 నుంచి భారతీయ పర్యాటకులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతించాలని ఏ దేశం నిర్ణయించింది?**
1) ఉక్రెయిన్ 2) రష్యా
3) యూఏఈ 4) యూఎస్ఏ

7. **భారతదేశ మొదటి యోగా విధానాన్ని ఏ రాష్ట్రం ప్రవేశపెట్టనుంది?**
1) తెలంగాణ 2) గుజరాత్
3) ఉత్తరాఖండ్ 4) పశ్చిమబెంగాల్

8. **2005లో ప్రారంభించి సముద్ర సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏ ద్వైపాక్షిక నావికా విన్యాసాన్ని 2024, డిసెంబర్ 17 నుంచి 20 వరకు తూర్పు నౌకాదళ కమాండ్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించారు?**
1) ఇంద్ర నేవీ 2) మిలన్
3) సింబెక్స్ 4) స్లినెక్స్

9. **బాబ్‌కార్డు లిమిటెడ్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొ